## జాతకం

# జ్యోతిషం, వాస్తు సమన్వయంతో సత్ఫలితాలు

మేడమ్! మీరు ఎంతో చక్కగా టీవీలో చెప్పే సమాధానాలు, పేపర్‌లో ఇచ్చేవి మాకు ఎంతో ఆత్మ విశ్వాసాన్ని పెంచుతున్నాయి. దానికి ముందుగా కృతజ్ఞతలు.తప్పక్కై జ్యోతిష్యంతో పాటుగా వాస్తు ప్రభావం ఉంటుంది అంటున్నారు కదా, అయితే పరిహారాల వల్ల ప్రయోజనాలు ఉంటాయి అంటారు, అయితే అందరికి రత్నాలు అవసరం ఉంటాయా?

– రామకృష్ణ, విజయవాడ

మీ అభిమానానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అయితే వ్యక్తిపై జ్యోతిష్యం, వాస్తు రెండింటి ప్రభావాలుంటాయి. దశ, దిశల వల్ల వ్యక్తి యొక్క మానసిక, శారీరక వికాసంలో అభివృద్ధి ఉంటుంది. జ్యోతిష్యపరమైన ఇబ్బం దులు ముఖ్యంగా నడిచే దశలు, అంతర్దశలు, గోచార గ్రహ చలనాలు, అలాగే వాస్తుపరమైన దోషాలు గల గృహాల వల్ల మరియు ఆ వాస్తు మనకి ఉపయోగపడే విధంగా లేని సమయంలో ఆ ప్రభావం వ్యక్తి జీవితంపై తప్పక ప్రభా వం చూపిస్తాయి. అందుకని తప్పనిసరిగా దానికి సంబంధించిన పరిహారాలు పాటించడం వల్ల చాలా చక్కని ప్రయోజనం ఉంటుంది. అందరికి ఒకే రకమైన పరిహారా లుండవు. రత్నాలు అందరికి అవసరం ఉండదు. కొందరికి ఒక రత్నం సరిపోతుంది. మరి కొందరికి 2 సరిపోవచ్చు. అన్నీ అందరికి అవసరం లేదు. సరైన జ్యోతిష్కుని సంప్రదించి జ్యోతిష్య పరమైన సలహాలు, అలాగే వాస్తు పరమైన సలహాలు పాటిస్తే మీరు, మీ గృహం కూడా ఆరోగ్యంగా ఉంటాయి. అదే ఆనందకరమైన జీవితంగా ఉంటుంది. దిక్కులు 8, రత్నాలు 9, వాటిని ఎవరికి ఎలా పడతాయో సూచిస్తే అదే సరైన పరిష్కారం. కేవలం పడేవి మాత్రమే కాక (దిక్కులైనా, రత్నాలైనా) పడనివి కూడా సూచించటం ముందు జాగ్రత్త! రత్న ధారణ పై కూడా చాలా మందికి అపోహలు, అనుమానాలు అధికం (నీలం ప్రమాదం, డైమండ్ చాలా జాగ్రత్త అని) కానీ మీకు పడేది కేవలం దశ, అంతర్దశ, గోచారం, రాశి బట్టి మాత్రమే నిర్ధారిస్తే ఇబ్బందులుంటాయి. కనుక జాతక చక్రాన్ని సంపూర్ణంగా పరిశీలించి (గ్రహాల బలాబలాలు, అవి మీకు ఎంత యోగదాయకం మొదలైన అంశాలని పరిగణనలోకి తీసుకున్నాక దాని ద్వారానే సరియైన రత్నాన్ని చెప్పడం మేలు (నక్షత్రం బట్టి చెప్పటం కూడా సరైన విధానం కాదు రత్నం) అందుకని ముందుగా జాతకచక్రాన్ని వేసుకున్నాక అప్పుడు జ్యోతిష్య పరంగా, వాస్తు పరంగా సమస్యలు గమనించి పరిహారాలు పాటిస్తే అందరూ ఆనందంగా ఉండగలరు.

★★★

మేడమ్! మీరు ఇస్తున్న సమాధానాలు మాలాంటి పాఠకులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటున్నాయి. జ్యోతిష్యం, ఇటు వాస్తు సమన్వయపరిచి చెప్పడం చాలా బావుంది. మీ మల్ని కలవాలంటే ఎలాగ? ఇందులో ఇస్తున్న ఫోన్‌కి చేస్తే కలవచ్చా? మీరు టీవీలో కూడా ముఖాముఖి సమాధానాలు చెప్తున్నారట కదా! చాలా సంతోషం ధన్యవాదాలు!

– రవీందర్ మంచిర్యాల

మీ అభిమానానికి కృతజ్ఞతలు నేను వ నితా టీవీలో రోజూ ఉదయం లైవ్‌లో సమాధానాలు జ్యోతిష్య, వాస్తు, సంఖ్యా శాస్త్ర పరంగా చెప్తున్నాను. నన్ను కలవటం పర్సనల్ అపాయింట్‌మెంట్ ద్వారానే సాధ్యం. వ్యక్తి జీవితంపై జ్యోతిష్య, వాస్తు ప్రభావాలుంటాయి. అందరూ కేవలం ఈస్ట్, నార్త్, నార్త్ఈస్ట్ అంటూ తూర్పు, ఉత్తరం, ఈశాన్యం మాత్రమే మంచివి అనుకుంటారు, అందరికీ అవే సరిపో తాయి అనుకుంటారు. కానీ అందరికి అవే సరిపోవు అవి సరిపడక కుటుంబం ఏర్పడక, సంతానం లేక, ఆర్థిక ఎదుగుదల లేక, వృత్తి చికాకులతో సతమతమయ్యే అనేక మందికి తాము ఎందుకు ఇబ్బంది పడుతున్నారో వారికి అర్థం కాదు. అరె మేం ఈస్ట్‌లో, నార్త్‌లో, ఈశాన్యంలో ఉన్నాం కదా! అయినా ఎందుకిలా అనుకుంటారు. అందు కే వారికి జ్యోతిష్య పరంగానే కాక, వాస్తు పరంగా కూడా సలహాలు, పరిహారాలు ఇవ్వడం వల్ల వారి జీవితంలో వారు ఆశించిన అభివృద్ధి ఉంటుంది అనేది సత్యం. అందుకే రెండు శాస్త్రాలను సమన్వయ పరుస్తాము.

★★★

నేను ఏప్రిల్ 27, 1963 సాయంత్రం 4 గంటలకు జన్మించాను. నాకు సరైన వృత్తి, నిలకడ, ధన సంపాదన లేదు. కుటుంబం కూడా నేను ఆశించిన విధంగా లేదు. (వివాహం అయింది కానీ మొదటి భార్యకి విడాకులు ఇచ్చి మరొక స్త్రీని వివాహం చేసుకున్నాను) నా ఇల్లు చూస్తే ఈశాన్యం ముఖం ! అందరూ ఈశాన్యం వల్ల అభివృద్ధి ఉంటుందంటారు కదా నాకు ఎందుకు లేదు? నేను పుష్యరాగం ధరిస్తున్నాను. చికాకులు ఎక్కువగా ఉన్నాయి. ధన సంపాదన అస్సలు లేదు. అందరూ నన్ను చాలా తెలివైన వాడినంటారు. మేధావి అంటారు మరి నా పరిస్థితి ఏంటి.

– .........., తెనాలి

విశ్వేశ్వరయ్యగారూ! మీ ఆవేదన సంపూర్ణంగా అర్థం అయింది. మీ ప్రశ్నల్లోనే సమాధానాలున్నాయి. అంటే మీది మృగశిర నక్షత్రం, మిథునరాశి, కన్యాలగ్నం సప్తమంలో బాధక స్థానంలో బాధకునితో కలిసి (గురునితో) శుక్రు డున్నాడు. ఈ వివాహ వైఫల్యాలు, ప్రస్తుతం మరొక వివాహానికి కారణాలు దీని వల్ల అర్థం అవుతున్నది. ఇక మీరుండేది ఈశాన్యం మీ జాతకానికి నప్పనిదే ఈశాన్యం. ఈశాన్యం ముఖమైనా, ఈశాన్యం పెరిగినా, తగ్గినా విధి శూల ఉన్నా అక్కడ టాయిలెట్స్ ఉన్నా కామన్ వాల్ ఉన్న ఏదైనా మీ జాతకానికి ఇబ్బందే. ఆ ఇబ్బంది కూడా ఎలా ఉంటుందంటే కుటుంబపరమైన అసంతృప్తి, వ్యక్తిగత అభివృద్ధి లేకుండా ఉండటం, సంసార, సంతాన, వృత్తి ధన సంపాదనలలో ఆటంకాలు, ఆలస్యాలు మానసిక బాధలు ఉంటాయి. ఎంత తెలివైన వారయినా ఆ మేధస్సుకి తగిన స్థాయిలో రాణింపు ఉండదు. మీ జాతకం ప్రకారం చక్కని ఆలోచనలు, క్రమశిక్షణ, తెలివి, అందరికి సలహాలు ఇవ్వగలగటం, చూడ చక్కని చేతివ్రాత, రూపం, మేధస్సుకి సంబంధించిన అన్నీ ఉంటాయి. చక్కని వాగ్ధాటి ఉంటుంది కానీ బాధకుడైన గురునితో కలిసిన శుక్రుని వల్ల ఆ శుక్రుడు కుటుంబ కారకుడు, ధన కారకుడు మాట కారకుడు మీ జాతకానికి అయి ఉండటం వల్ల ఎప్పుడైతే గురునితో కల్సి (బాధకుని ఇంట బాధకునితో చేరాడో) ఉన్నాడో చాలా ఇబ్బందులు మీరు చెప్పిన విధంగా ఉంటాయి. పంచమంలో కేతువు వల్ల మీకు సంతాన సమస్యలుండే అవకాశం ఉంది. అయితే ప్రస్తుతం నడిచే దశ (2011 నవంబర్ దాక అర్ధాష్టమ శని నడిచింది) గోచార రీత్యా గురుడు వ్యయం, తరువాత 2014 నుంచి (మే) మంచి ఫలితాలుంటాయి. మీకు పైగా పుష్యరాగం పడదు. దాని వలన కూడా ఈ చికాకులు ఎక్కువై ధన సంపాదనలో, వృత్తిలో, కుటుంబంలో, సంఘంలో కొన్ని రకాల ఇబ్బందులు పెరిగే అవకాశం కనపడుతున్నది.

మీరు కొన్ని పరిహారాలు పాటించండి.

★ డైమండ్ 11 సెంట్స్ పైన ఎడమ చేతి మధ్య వ్రేలికి ధరించడం. ★ గురు జపం చేసుకోండి.
★ పుష్యరాగం తీసెయ్యండి. పగడం కూడా వద్దు.
★ ప్రతి గురువారం దేవాలయ సందర్శన అవసరం.
★ శనగలు, బెల్లం బూందీ మిఠాయి గురువారం పంచండి బీద వారికి. ★ ఈశాన్యం పనికి రాదు.
★ తూర్పు, పడమర, ఉత్తరం బాగానే ఉంటాయి.
★ దత్తాత్రేయ శ్లోకాలు పఠించండి. ■

డా॥ ఈడుపుగంటి పద్మజారాణి
జ్యోతిష్య వాస్తు పండితురాలు,
ఫోన్: 8143383814.

## రాశిఫలం

13-1-2013 నుండి 19-1-2013



**మేషం:** అశ్వని, భరణి, కృత్తిక 1వ పాదం
(చూ, చే, చో, లా, లీ, లూ, లే, లో, అ)

అన్య స్త్రీలతో పరిచయం కలుగును. పిల్లల నుండి సహకారం లభిస్తుంది. ఆదాయం పెరుగుతుంది. చిరకాలంగా వేధిస్తున్న సమస్యలు పరిష్కారం అవుతాయి. చిట్‌ఫండ్‌ల ద్వారా రావలసిన ధనం చేతికి అందుతుంది.



**వృషభం:** కృత్తిక 2, 3, 5 పా॥ రోహిణి 4వ పా॥ మృగశిర 1, 2 పా॥
(ఈ, ఊ, ఏ, ఓ, వా, వీ, వూ, వే, వో)

మీకున్న స్థిరాస్తులపై ఇతరులు కన్ను పడుతుంది. ఉద్యోగస్తులు వృత్తిలో ఎక్కువ శ్రమ పడినప్పటికీ తగిన గుర్తింపు పొందలేరు. భాగస్వాములతో ఉన్న సమస్యలు చర్చల ద్వారా పరిష్కారం అగును. బ్యాంకింగ్, ఫైనాన్స్ రంగంలో ఉన్నవారికి అన్నివిధాలుగా కలిసి వస్తుంది.



**మిథునం:** మృగశిర 3, 4 పా॥ ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పా॥
(కా, కీ, కూ, ఖాం, జా, చా, కే, కో, హా)

ఆదాయంకంటే ఖర్చులు పెరుగుతాయి. అయితే ఏదో విధంగా ధనం చేతికి అందుతుంది. మీ యొక్క మాటలలోను, చేతలలోను, కోపం కనబడుతుంది. బాధ్యతలు నిర్వహించడంలో జాగ్రత్త వహించడం మంచిది.



**కర్కాటకం:** పునర్వసు 4 పా॥ పుష్యమి. అశ్లేష
(హీ, హూ, హే, హెూ, డా, డీ, డూ, డే, డో)

విదేశ ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. అక్రమ, మార్గాల ద్వారా ధనం సంపాదించే ఆలోచన వస్తుంది. తల్లి ఆరోగ్యం విషయంలో ఖరీదైన వైద్యం చేయించవలసి వస్తుంది. గురువుల ఆశీస్సులు పొందుతారు.



**సింహం:** మఖ, పుబ్బ, ఉత్తర 1 పా॥
(మా, మీ, మూ, మే, మో, టా, టీ, టూ, టే)

సొంత వ్యాపారం చేయాలనే ఆలోచన బలపడుతుంది. ఋణ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆర్థిక పరిస్థితిలో మార్పు వస్తుంది. ప్రత్యర్థులపై విజయం సాధిస్తారు. మొహమాటం వలన బంధువులకు ఆర్థికంగా సహాయ పడవలసి వస్తుంది.



**కన్య:** ఉత్తర 2, 3, 4 పా॥, హస్త చిత్త 1, 2 పా॥,
(టో, పా, పీ, పూ, షా, ణా, ఢా, పే, పో)

కుటుంబ విషయాలలో అనవసర వ్యక్తుల జోక్యం ఎక్కువ అవుతుంది. పెద్ద పెద్ద విదేశీ సంస్థలలో ఉద్యోగం వస్తుంది. స్థిరాస్తులు కొనుటకు కావలసిన ఏర్పాట్లు చేసుకుంటారు. విద్యార్థులు విద్యలో మంచి ప్రతిభ చూపిస్తారు.



**తుల:** చిత్త 3, 4 పా॥ స్వాతి, విశాఖ 1, 2, 3 పా॥
(రా, రీ, రూ, రే, రో, తా, తీ, తూ, తే)

విద్యావంతురాలైన స్త్రీతో పరిచయం కలుగును. చెవిపోటు, అజీర్ణ, చర్మ, సంబంధ వ్యాధులు పీడిస్తాయి. నూతన వ్యాపార ప్రారంభం గురించి కావలసిన ప్రయత్నాలు ఫలిస్తాయి. వృత్తి వ్యాపారములయందు మార్పులు చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి.



**వృశ్చికం:** విశాఖ 4 పా॥, అనురాధ, జ్యేష్ట
(తో, నా, నీ, నూ, నే, నో, యా, యీ, యూ)

కళాకారులకు, క్రీడాకారులకు విదేశ అవకాశములు వస్తాయి. స్త్రీలకు ప్రభుత్వ ఉద్యోగం వస్తుంది. గురువుల ఆశీస్సులు లభిస్తాయి. వివాహ వేడుకలలో పాల్గొంటారు. గృహ అవసరాలకు విలువైన వస్తులు కొంటారు.



**ధనుస్సు:** మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా॥
(యే, యో, బా, బీ, భూ, ధా, భా, ఢా, బే)

స్త్రీల నుండి సహాయం లభిస్తుంది. విలువైన వస్తువులు సమకూరుతాయి. శత్రువులపై విజయం సాధిస్తారు. క్రీడాకారులకు గుర్తింపు వస్తుంది. పోటీలలో విజయం సాధిస్తారు. వివాహ ప్రయత్నాలు ఫలిస్తాయి



**మకరం:** ఉత్తరాషాఢ 2, 3, 4 పా॥, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా॥
(బో, జా, జీ, జూ, జో, ఖా, గా, గీ)

చెడ్డవారితో స్నేహం. సంతాన లాభం. వివాహ సంబంధములు నిశ్చయమగును. విదేశ ప్రయత్నాలు ఫలిస్తాయి. విదేశీ సంస్థలలో, కంప్యూటర్ రంగంలో ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రభుత్వ ఉద్యోగులకు అదనపు ఆదాయం లభిస్తుంది.



**కుంభం:** ధనిష్ఠ 3, 4 పా॥ శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పా॥
(గూ, గే, గో, సా, సీ, సూ, సే, సో, దా)

స్థానభ్రంశం లేదా పదవి గండం వంటి సంఘటనలు జరుగవచ్చును. కొత్త పనులు ప్రారంభించుటకు అనుకూలంకాదు. ప్రభుత్వ వ్యవహారాలలో జాగ్రత్తగా వ్యవహరించవలసి ఉన్నది.



**మీనం:** పూర్వాభాద్ర 4 పా॥, ఉత్తరాభాద్ర, రేవతి
(దీ, దూ, శ్యాం, ఝా, థా, దే, దో, చా, చీ)

ప్రభుత్వం వారికి చెల్లించవలసిన పన్నులు చెల్లిస్తారు. తల్లిదండ్రుల అవసరాలకు ఆర్థిక సహాయం అందజేస్తారు. కుటుంబ సమస్యలు ఎక్కువగా ఉంటాయి. వృత్తిలో ఏర్పడిన సమస్యలు తొలగించుకొనుటలకు పెద్ద మొత్తంలో ధనం ఖర్చు చేయవలసి వస్తుంది.